## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విరాళం



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న పల్లయ్య

వడ్డేపల్లి, నవంబర్ 24 : శాంతినగర్‌లో నిర్మిస్తున్న మాదాసి మాదారి కురువ సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కుర్వసంఘం నాయకులు పల్లయ్య రూ.15,116లను శుక్రవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ ఐక్యమత్యంగా వుంటూ అభివృద్ధి సాధిద్దామన్నారు. కార్యక్రమంలో పెద్దసోమన్న, మల్లికార్జున్, ఠాగూర్ కృష్ణ, వెంకటస్వామి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తిమృతి..

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 24 : చికిత్స పొందుతూ వ్యక్తిమృతి చెందిన ఘటన గురువారం రోజు ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై అశోక్‌బాబు కథనం మేరకు మండలంలోని షాబాద గ్రామానికి చెందిన బోయ పెద్దనాగన్న మానసిక పరిస్థితి బాగలేకపోవడంతో ఈనెల19వ తేదీన పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స కోసం కర్నూల్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ పెద్దనాగన్న గురువారం రోజు మృతిచెందాడు. శుక్రవారం రోజు భార్య పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## తైక్వాండోలో జాతీయ స్థాయికి విద్యార్థి ఎంపిక

ఉండవెల్లి, నవంబర్ 24 : 2023 రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ నిర్వహించిన పోటీల్లో మండల విద్యార్థి ఎంపికైంది. మండలంలోని కలుగోట్ల కస్తూర్బా పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని తన్మయి రాష్ట్రస్థాయిలో రాణించి బంగారు పతకాన్ని సాధించడంతో సెక్టోరియల్ అధికారి ఫర్జానబేగం, ఎస్‌వో పరిమళ, ఉపాధ్యానులు శుక్రవారం అభినందించారు. విద్యార్థిని డిసెంబర్ 1నుంచి 3వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనన్నుట్లు ఎస్‌వో పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఈటీ అరుణతార, ఉపాధ్యాయనులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ పంపిణీ చేయాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



గదిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల అర్బన్, నవంబర్ 24 : జిల్లాలో ఎన్నికల సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లను త్వరగా పంపీణి చేయాలని ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ పంపిణీఅధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి అదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయలలో పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది పంపిణీ గదిని ఆమె పరిశీలించారు. ఇతర జిల్లాకు చెందిన ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లు సకాలంలో పంపిణీ చేయాలని ఆమె అధికారులకు అదేశించారు.

### ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలి

గద్వాల అర్బన్,నవంబర్ 24 : ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి అంతా సిద్ధంగా ఉండాలని జిల్లా సెక్టోరియల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, తాసీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతు పోలిస్ కేంద్రాలలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్,అపూర్వ చౌహాన్,ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణకు ఏర్పాట్లు : అదనపు కలెక్టర్

గద్వాల అర్బన్,నవంబర్ 24 : వానాకాలం వరిధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అధికారులను అదేశించారు. శుక్రవారం పీపీసీ సెంటర్లు లత్తిపురం, కొత్తపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రేడ్-ఏ రకానికి క్వింటాకు రూ.2,203 సాధారణ రకానికి రూ.2,183 ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఇంటింటికీ బీఆర్ఎస్ సైన్యం

- అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు
- గులాబీ పార్టీని ఆశీర్వదించాలి
- విజయుడిని భారీ మెజారిటీతో గెలిపించాలి
- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు సతీమణి అనీల



ఎర్రవల్లి ప్రచారంలో పాల్గొన్న విజయుడు సతీమణి అనీలా



అయిజలో బీఆర్ఎస్ ప్రచారం



అలంపూర్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



షాబాదలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బాలకృష్ణారెడ్డి

రాజోళి, నవంబర్ 24 : ఎన్నికల ప్రచారంలో భాగంగా నాయకులు గ్రామాగ్రామాన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉన్నారు. మండలంలోని తూర్పుగార్ల పాడు, రాజోళి, పెద్ద తాండ్ర పాడు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి విజయుడి భారీ మెజారిటీతో గెలిపించాలని వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ కరుణ తూర్పు గార్లపాడు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఉపసర్పంచ్ గోపాల్, మాజీ సర్పంచ్ గంగి రెడ్డి, రాజ్‌కిరణ్, రైతు సంఘం అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకూ వివరిస్తూ గడప గడపకూ తిరిగారు. చల్లా నాయకత్వంలో అలంపూర్‌ను అభివృద్ధి చెందుతుందన్నారు. కావును విజయుడిని భారీ మెజారిటీతో గెలిపించి మండల సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు.

**అయిజలో..**

అయిజ, నవంబర్ 24 : తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ సైన్యం ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. తొమ్మిదన్నరేండ్లలో దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ సారథ్యంలోని సర్కారు అమలు చేసిందని వివరిస్తున్నారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుపడంలో సీఎం కేసీఆర్ కృషి ఎంతగానో ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరుతున్నారు. శుక్రవారం అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ఇంటింటికీ వెళ్లిన బీఆర్ఎస్ సైన్యానికి ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడికి భారీ మెజార్టీ అందించి ఆదరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌ను గెలిపించుకొందాం**

ఇటిక్యాల, నవంబర్ 24 : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని బీఆర్ఎస్ నాయకుడు బాలకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని షాబాదా గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జరిగిన అభివృద్ధి మళ్లీ వెనక్కి పోతుందన్నారు. కావున ఓటర్లు కారు గుర్తుపై ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అలంపూర్‌లో**

అలంపూర్, నవంబర్ 24 : రోజురోజుకు బీఆర్ఎస్ ప్రచారం హోరు ముమ్మరం చేశారు. పట్టణాల్లో గ్రామాల్లో వాడవాడల, గల్లిగల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మండలంలోని లింగనవాయి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు చింతల మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుమారుడు వరప్రసాద్, బలరాముడు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉందామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నేడు కేసీఆర్ పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందుకోని కుటుంబం లేదంటే అతిశయోక్తి కాదని నాయకులు ప్రజలకు వివరిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెద్దస్వామి, వెంకటేశ్ యాదవ్, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కే మా మద్దతు**

అలంపూర్, నవంబర్ 24 : నియోజకవర్గం హోలీయ దాసరి సంఘం సభ్యులందరూ మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు వారు ఎమ్మెల్సీ చల్లాను మర్యాదపూర్వకంగా కలిసి వారి మద్దతును తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడిను భారీ మెజార్టీతో గెలిపాస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం బాధ్యుడు పాల్గొన్నారు.

**రాబోయేది రైతురాజ్యం..**

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 24 : రాబోయేది రైతురాజ్యంమని, కేసీఆరే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు సతీమణి అనీల తెలిపారు. మండలంలోని యాక్తాపూర్, కొండపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో ఎంపీపీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ అమలుపరుస్తున్న సంక్షేమపథకాలను గడపగడపకూ వివరిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. అదేవిధంగా ఎంపీపీ స్నేహ, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి, రవిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్నారు. కార్యక్రమంలో శ్రీను, భాస్కర్, సువార్త, దైవసాయం, జమ్మేశ్వరమ్మ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా కాళికాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

- భక్తి పారవశంతో పులకించిన అయిజ పట్టణం

అయిజ, నవంబర్ 24 : అయిజ పట్టణం భక్తి పరవశంతో పులకించింది. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భాజాభజంత్రీలు, మేళాతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల అమ్మవారి స్మరణల నడుమ పట్టణంలోని తూకుంట రహదారిలో పునర్నిర్మించిన కాళికాదేవి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలోని గర్భగుడిలో వేద పండితులు కాళికాదేవి శిలావిగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన శాస్త్రోక్తంగా పూజలు చేసి యంత్రప్రతిష్ఠ చేశారు. కాళికాదేవి అమ్మవారు, గణపతి, నాగదేవతల విగ్రహాలు, కళశ ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం ప్రత్యేక క్రేన్, భక్తుల సహాయంతో భారీ ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. అష్టాదశ శక్తిపీఠాలు, నవదుర్గల విగ్రహాలకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పట్టణానికి చెందిన ఆడపడుచులకు పుట్టింటి వారు కొత్త బట్టలు కొనిచ్చి, ఒడి బియ్యం నింపి సాగనంపారు. ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనలో భక్తులు .. అమ్మవారి మూలవిరాట్